మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
మంగళవారం - 8 - అక్టోబర్ - 2024 : పేజీలు 8

## ధర్మవరంలో హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టండి



### కేంద్ర జవుళి, చేనేత శాఖల మంత్రి గిరిరాజ్ సింగ్‌కు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ లేఖ

**ధర్మవరం,అక్టోబర్ 07 మనంన్యూస్ :** శతాబ్దాలుగా చేనేత రంగానికి, పట్టు చీరల ఉత్పత్తికి ప్రసిద్ధి గాంచిన శ్రీ సత్య సాయి జిల్లాలోని తన స్వంత నియోజకవర్గం ధర్మవరంలో "హ్యాండ్లూమ్ క్లస్టర్" ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టాలని కేంద్ర జౌళి, చేనేత శాఖల మంత్రి గిరిరాజ్ సింగ్ కు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ లేఖ రాశారు.ఇందుకు సంబంధించిన

మిగతా 2లో

## అనంతకు అజాద్ బస్సుల తయారీ పరిశ్రమ...

- ✦ రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ హామీ
- ✦ మంత్రి భరత్‌ను కలసిన అనంత ఎంపీ అంబికా



**అనంతపురం అక్టోబర్ 07 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం జిల్లాలో అజాద్ బస్సుల తయారీ పరిశ్రమ రానుందని రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి టి.జి. భరత్ హామీ ఇచ్చారు. సోమవారంఅనంతపురంపార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కర్నూల్ వెళ్లి రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి టి. జి.భరత్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతపురం జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి కృషిచేయాలనిమంత్రినికోరారు.ముఖ్యంగా అనంతపురాన్ని పారిశ్రా మిక వాడగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ మేరకు మంత్రికి వినతిపత్రంఅందజేశారు.ఇందుకు స్పందించిన రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ త్వరలో అనంతపురం జిల్లాలో ఆజాద్ బస్సులు తయారు చేసే పరిశ్రమ రాబోతుందని చెప్పారు.అనంతరం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాజీ మంత్రి టిజి. వెంకటేష్ ను కలిసి పలు సమస్యలపై చర్చించారు.



### ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## అర్జీలకు వేగంగా పరిష్కారం చూపించాలి

✦ జిల్లాలోని అసైన్ ల్యాండ్స్ ఫ్రీ హెూల్డ్ పరిశీలన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి ✦ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ప్రజా సమస్యల పరిష్కారం వేదిక అర్జీలకు వేగంగా పరిష్కారం చూపించాలని జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, పౌర సరఫరాల శాఖ డిఎం రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ప్రజల నుంచి 422 అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వస్తున్న అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.



**అనంతపురం, అక్టోబర్ 07 మనంన్యూస్ ప్రతినిధి :** ప్రతిరోజు అర్జీల పరిష్కారానికి సమయం కేటాయించాలన్నారు. అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.జిల్లాలో అసైన్ ల్యాండ్స్ ఫ్రీ హెూల్డ్ పరిశీలన ప్రక్రియ జిల్లాలో దాదాపు 34 వేల ఎకరాల భూమికి గాను ఇప్పటివరకు 23వేల ఎకరాలభూమికి సంబంధించి ప్రక్రియ ను పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు.ఇందులో ఎక్కువ సంఖ్యలో కళ్యాణదుర్గం సబ్ డివిజన్‌లో

మిగతా 2లో





### మండలాల ప్రత్యేక అధికారులు

## క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలి

✦ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో వచ్చిన వినతులు 171 ✦ జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి, అక్టోబర్ 7 మనంన్యూస్ :** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, జిల్లాలో దృష్టి సారిం చాల్సిన అంశాలపై శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు వారానికి ఒక్కరోజు అనగా శుక్రవారం హాస్టల్లో, రైతు సేవా కేంద్రాలు, ప్రభుత్వా సుపత్రులు తనిఖీలు చేసి, సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించే

మిగతా 2లో

సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక లలోవచ్చిన వినతులు ప్రతి ఒక్క వినతిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చేతన్ జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సోమ వారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్ర మంలో పాల్గొని ప్రజల నుంచి 171 అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్అభిషేక్ కుమార్, డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, డిఆర్డిఏ పిడి నరసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

- ✦ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వినుతులు 410
- ✦ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన మంత్రి



**పెనుకొండ అక్టోబర్ 7 మనంన్యూస్ :** ప్రజా సమస్యల ప్రజా వేదికలో వచ్చే సమస్యలకు వెం టనే పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు మంత్రి సవితమ్మ ఆదేశించారు. స్థానిక పట్టణ పరిధిలోని సబ్ కలెక్టర్ కార్యాలయం భువన విజయం నందు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖా మంత్రి సవితమ్మ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా

మిగతా 2లో

# ఫిర్యాదులను ప్రాధాన్యతగా పరిష్కరించండి

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్ - జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక**

**- ప్రజల సమస్యలను ముఖాముఖి విని 99అర్జీలు స్వీకరించిన జిల్లా ఎస్పీ**



**అనంతపురం అక్టోబర్ 07 మనంన్యూస్ ప్రతినిధి :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతగా పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. ప్రజల సమ స్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలన్న ప్రభుత్వ సంకల్పం మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో సోమవారం ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా 99 పిటీషన్లు జిల్లా ఎస్పీ ప్రజల నుండీ స్వీకరించారు. స్థానిక పోలీసు కానారేన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమాని జిల్లా నలమూలల నుండీ ప్రజలు విచ్చేసి తమ సమస్యలపై స్వేఛగా పిటీషన్లు అందజేశారు. జిల్లా ఎస్.పి పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యా దులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ కలహాలు, భార్యా భర్తల గొడవలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు మహిళా డీఎస్పీ ఎస్.మహబూబ్ బాషా కూడా పాల్గొని ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు.

# ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి



పెను కొండ నియో జకవర్గ నలుమూలల నుండి వచ్చిన అర్జీలను మంత్రి స్వీకరించారు. అర్జీదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని ఫిర్యా దులను క్షుణ్ణంగా పరిశీలిం చారు. కుటుంబ కలహాలు, భూ-ఆస్థి వివాదాలు, ఇతర సమస్యలపై మంత్రికి విన్నవించుకున్నారు. ఇందులో ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో తమ భూములను వైసీపీ నాయకులు దౌర్జన్యంతో ఆక్రమించారని పలువురు మంత్రి ద్రుష్టికి తీసుకొచ్చారు. ఎన్నో ఏళ్ల నుంచి తాము సాగులో ఉన్నప్పటికీ ఆన్ లైన్లో నుంచి తొలగించి వైసీపీ నాయకులు తమ పేర్లు నమోదు చేసుకు న్నారని మంత్రి ముందు వాపోయారు. తమ భూములు తమకు దక్కేలా చూడాలని విన్నవించారు. పింఛన్లు పొందేందుకు అర్హత ఉన్నప్పటికీ తమకు ఇవ్వడంలేదని కొందరు గతంలో వచ్చే పింఛన్లను తొలగించారని మరికొందరు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రేషన్ కార్డుల విషయంలో కూడా ఇలాంటి ఫిర్యాదులే వచ్చాయి. వీటిపై కనీసం ఇప్పుడైనా తమకు న్యాయం చేయాలని పలువురు వినతులు అందజేశారు. సమస్యలను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకొని న్యాయం చేయాలని అధికారు లకు మంత్రి ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 410 అర్జీలను స్వీకరించారు. ప్రతి సోమవారం మండలాలలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను ప్రజలు సద్వి నియోగం చేసుకొని సమస్యలను పరిష్క రించుకోవచ్చని తెలియజేశారు. కార్యక్ర మంలో ఆర్డీవో శ్రీనివాసులు ,డిఎస్పీ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, ఎమ్మార్వో శ్రీధర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ధర్మవరంలో హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టండి

మొదటిపేజీ తరువాయి...

సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)ను తన లేఖతో జతపర్చానని, పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని ఆయన కేంద్ర మంత్రిని కోరారు. అత్యుత్తమ నాణ్యతతో కూడిన చేనేత, పట్టు చీరల తయారీ నిపుణులకు ధర్మవరం పుట్టినిల్లన్నారు. ధర్మవరంనియోజకవర్గానికి తాను శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహిం చటం యాద ృచ్ఛికమని ఆయన పేర్కొ న్నారు. ఆధునిక యాంత్రిక యుగంలో పవర్లూమ్స్ విపరీతంగా పెరిగిపోతుం డటంతో ధర్మవరం సంప్రదాయ పట్టు చీరెల తయారీ రంగం అనేక సవాళ్ళనుఎదుర్కొంటోంద న్నారు. దీంతో ఈ రం గంపై ఆధారపడిన వారి ఆదాయం గణ నీయంగా తగ్గిపోతూ వారు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సవాళ్ళ ఊబిలో చిక్కుకున్న ధర్మవరం చేనేత, పట్టు చీరెల ఉత్పత్తి రంగాన్ని గాడిలో పెట్టేందుకు తాను పంపుతున్న డిపిఆర్ లో పలు ప్రతిపాదనలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా వ్యాప్తంగా దాదాపు 28,500 చేనేత కుటుంబాలు ఉన్నాయ న్నారు. ప్రత్యేకంగా ధర్మవరం ప్రాంతంలో 12,800 కుటుంబాలు పట్టు, చేనేత రంగంపై ఆధారపడి మనుగడ సాగిస్తున్నా యన్నారు. చేనేత కార్మికుల కుటుంబా లను ఆర్థికంగా ఆదుకుని వారి జీవితాలను చక్కదిద్దేం దుకు ఈ రంగంలో తగిన పోటీ తత్వాన్ని ప్రోత్సహించేందుకు తాను ప్రతిపాదించిన చర్యలు ఉపయోగపడతాయని సత్యకుమార్ యాదవ్ తన లేఖలో పేర్కొన్నారు. దాదాపు రు.30 కోట్ల అంచనా వ్యయంతో ప్రతి పాదిస్తున్న ధర్మవరం హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు లో 80 శాతం మేర నిధులు (సుమారు రు.24 కోట్లు) కేంద్రం భరిస్తే, మిగిలిన 20 శాతం నిధు లు (రు.6 కోట్ల)ను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని ఆయనలేఖలో వివరించారు. ప్రతిపాదిత హ్యాం డ్లూమ్ క్లస్టర్ తో అనేక ప్రయోజనాలు ఉన్నందున ఈ డిపిఆర్ ను పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రికిమంత్రిసత్యకుమార్‌యాదవ్‌విజ్ఞప్తి చేశారు.

# మండలాల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలి

మొదటిపేజీ తరువాయి...

దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో మీ మాత ృ శాఖలకు సంబంధి ంచిన అంశాలపై సమీక్షించుకోవాలని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 9.30 నిముషాల నుండి10.30ని మషాలవరకూ చివరి శుక్రవారంలలో మీ క్షేత్రస్థాయి పర్యటనలో సమ స్యలపై రాండమై జేషన్నై చర్చించడం జరుగు తుందని తెలిపారు. ఆయా శాఖల సమన్వయ సమావేశం నిర్వహించుకోవాలని ఆదేశించారు. మీ శాఖలలో కింద స్థాయి సిబ్బందితో సమన్వయంతో పనిచేసుకొని శాఖపై ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండి ముం దుకు సాగాలని అధికారులను హెచ్చరిం చారు. వివిధ దిన పత్రికలలో వచ్చే ప్రతికూల వార్తలపై ఎప్పటికప్పుడు ఆయా శాఖల హెచ్‌డిఓ లు ఖండన ప్రచురించాలని పేర్కొన్నారు. కోర్టు కేసు లపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సకాలంలో కౌంటర్ ఫైల్స్, అపిల్ దాఖలు చేయాల న్నారు. ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోందని అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని సత్వరమే పరిష్కారం చూపాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశిం చారు. కలెక్టర్ మాట్లా డుతూ ప్రజా సమస్య లపై సత్వరమే స్పందించి క్షేత్రస్థాయిలో అర్జీదారులు ఎదుర్కొంటున్న అంశాలపై ప్రత్యేక ద ృష్టిని సారించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశిం చారు. ప్రతి శాఖలో పీఎంయు ఒక అభ్యర్థిని నియమి ంచడం జరిగిందని అతని ద్వారా పిజి ఆర్ ఎస్ వినతలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారురెవెన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు, డిపిఓ, ఉపాధి పనులు, తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సూచిం చారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద దినసరి కూలీ లకు పనులు కల్పించుటకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందే ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులుఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించకు ండా పరిష్కార మార్గం చూపించాల్సిన బాధ్యత ఆయా శాఖల అధికారులపై ఉంటుందని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై 171అర్జీలు వచ్చాయి. దరఖాస్తుదారుడుకి మీ సమస్యను పరిష్కరించడం జరిగిందని ఫోను ద్వారా మెసేజ్ అందజేయాలని తెలిపారు. మీ సమస్యను ఫలానా రూల్స్ ప్రకారం తిరస్కరించడం జరిగింది అని కూడా తెలపాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో వచ్చిన వినతులు.. సోమందేపల్లి మండలం వెలిదడకల గ్రామంలో సర్వే నెంబర్ 314 మా భూమి జాతీయ రోడ్డు విస్తరణ కొరకు భూ సేకరణ జరిగింది నష్టపరహారం అందజేయ వలసిందిగా నరసింహప్ప వినతుల అందజేశారు. బత్తలపల్లి మండలం, బత్తలపల్లి రెవెన్యూ గ్రామం నందు సర్వే నంబర్లు 275-5 న 2 ఎకరాల 75 సెంట్లు భూమి నందు ప్లాట్లు వేసినారు సదర్ భూమి గంటాపురం జగ్గు అని అభ్యంతరం తెలుపు తున్నాడు కావున సదరు భూమిని సర్వే చేపించి పరిష్కరించాలని ఎం శివ శంకర్ వినుతులు అందజేశారుహిందూపురం, పరిగి, లేపాక్షి, చిలమత్తూరు మండలాలలో జోరుగా కల్తీ కలు తయారుచేసి గ్రామంలోకి 40 వాహనాల ద్వారా సరఫరా చేయుచున్నారు. కల్తీ తయారు రామకృష్ణప్ప కేంద్రంలో పనిచేయుచున్నాడు. అనేక దళితుల కాలనీలో సరఫరా చేయుచున్నాడు కావున కల్తీ అరికట్టాలని వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి విజయప్రసాద్, ఏ పియంఐపిడి సుదర్శన్, ల్యాండ్‌సర్వే ఏడి విజయ శాంతి భాయ్ ,యల్‌డి యం రమణ కుమార్, ఉద్యా నవనశాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్ర శేఖర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖఅధికారి శివ రంగ ప్రసాద్, పరిశ్రమ శాఖ జీఎం నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి ఈ మల్లికార్జునయ్య, డిఎం అండ్ హెచ్ ఓ మంజువాణి, ఐసిడిఎస్ అధికారి, పశుసంవర్ధక శాఖ జెడి శుభ దాస్, డి సి హెచ్ ఓ తిపేంద్ర నాయక్, డీఈఓ మీనా, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ అశ్వత్ నాయక్, గిరిజన సంక్షేమశాఖఅధికారిమోహన్‌రావు,మైనింగ్ అధికారి భాష వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఎస్ ఈ పి ఆర్ మురళి మోహన్, క్రీడా సాధికార సంస్థ అధికారి ఉదయ భాస్కర్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఆర్ అండ్ బి ఎస్ ఈ సంజీవయ్య,ఆర్టీసీజిఎం రవిచంద్ర, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద, ఏపీ మార్క పేడ్ అధికారి గీత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలకు వేగంగా పరిష్కారం చూపించాలి

9,338 పెండింగ్ ఉన్నాయన్నారు. దీనిని త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ, తహసీల్దార్‌లను ఆదేశిం చారు. అలాగే ప్రజలకు అవసరమైన 100 ముఖ్యమైన సేవలకు సంబంధిం చిన బోర్డులను ఎంపీడీవో కార్యాలయాల్లో అందరికీ అర్థమయ్యే విధంగా ఏర్పాటుచేయాలనిజడ్పీ సీఈవోను ఆదేశించారు. అలాగే జిల్లాలోని తహసీల్దార్ కార్యాలయాలలో 100 ముఖ్యమైన సేవలకు సంబంధించిన బోర్డులను జిల్లా అంతా ఒకే విధంగా ఉండేలా తయారు చేసి జిల్లా లోని తహసిల్దార్ కార్యాలయాలకు త్వరితగతిన పంపాలన్నారు. వీటిని పంపిణీ చేయు బాధ్యత పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం తహసీల్దార్ కు ఉందన్నారు. ఈ పంట నమోదు ప్రక్రియ సమయంలో మైక్రో ఇరిగేషన్ కు సంబంధించి డిప్ ఇరిగేషన్ ప్రక్రియను మండల్ వ్యవసాయ, ఉద్యాన అధికారులు గ్రామస్థాయిలోకి వెళ్లి అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్ల ద్వారా నమోదు చేయించాలన్నారు. దీనికి సంబంధించి ఆర్డీవోలు, ఉద్యాన, వ్యవసాయ శాఖల ఏడిలకు తెలియజేయాల న్నారు. ప్రతి శాఖకు సంబంధించిన జిల్లా అధికారులు తమ శాఖల పరిధిలో ఒక అధికారిని కమాండ్ కంట్రోల్ రూమ్ ఇంచార్జ్‌గా నియమించాలన్నారు. వారికి వాట్సాప్ గ్రూప్ లు ఏర్పాటుచేసి ప్రభుత్వ పథకాలు, పనులు వేగవంతంగా జరిగే విధంగా చూస్తూ సమాచారాన్ని వేగంగా ప్రజలకు చేరే విధంగా చూడాలన్నారు. పిజిఆర్‌ఎస్ కు సంబంధించి పోలీస్ శాఖ వారు ఒక నోడల్ అధికారిని నియమించే విధంగా చూడాలన్నారు. వెలేర్ అసిస్టెంట్ ప్రతి సోమ, గురువారాలలో తమ పరిధిలోని పాఠశాలలను సందర్శించాల న్నారు. గ్రామ, మండల స్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల పంపిణీ జరిగే సమయంలో ఆరాటేలకు ప్రాధాన్యతనివ్వకుండా ఎక్కువమంది ప్రజలతో మమేకమై,పాల్గొనే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి అందే విధంగా చూడాలన్నారు. అనంతరం విజయవాడ వరద బాధితుల సహాయనిధి కోసం సింగనమల మండలం,



శోధనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల నుండి సేకరించిన పదివేల రూపాయల చెక్కును స్కూల్ అసిస్టెంట్ వివేకానంద సీఎం సహాయ నిధికిగాను చెక్కును జిల్లా కలెక్టర్ కు అందజేశారు. సమావేశంలో పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం తహసీల్దార్ వాణిశ్రీ, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ,ఐసిడిఎస్‌పిడిశ్రీదేవి, డిపిఓనాగరాజునాయుడు, ఆర్. అండ్. బిఎస్ఈఓబుల్‌రెడ్డి, డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, సిపిఓ అశోక్ కుమార్, ఎల్డిఎం నర్సింగరావు, డ్వామా పిడి భాష, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి, డిటిసి వీర్రాజు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, సర్వే ఏడి రూప్ల నాయక్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, వికలాంగుల సంక్షేమశాఖఏడి రసూల్, మార్కెటింగ్ ఏడీ చౌదరి, డిటిడబ్ల్యుఓ రామాంజ నేయులు,డిసిఓ అరుణకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# యానిమేటర్‌పై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించుకోవాలి

– సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్



**పుట్టపర్తి అక్టోబర్ 07 మనంన్యూస్ :** యానిమేటర్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించు కోవాలిని, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు డ్వాక్రా సంఘాల మహిళలతో కలిసి కలెక్టర్ కార్యాలయం కార్యాలయం ముందు బైఠాయించారు. గంటపాటు నిరసన తెలియజేసి ఏపీఎంపై సీసీలపై తక్షణం చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. కదిరి మండలం ముత్యాల చెరువు గ్రామంలోనీ శ్రీ ఆంజనేయ గ్రామైక్య మహిళా సంఘాల ద్వారా 20 డ్వాక్రా మహిళా సంఘాలలోని 200 మంది పైగా మహిళలు, ఈ సంఘాల నుండి రుణాలు తీసుకుంటూ సక్రమంగా చెల్లింపులు చేసుకుంటున్నారు. ఈ సంఘాలకు సంబంధించి 2012 నుండి యానిమేటరుగా లింగాల సుబ్బారెడ్డి విఓఏగా పని చేస్తున్నారు. ఈ యానిమేటరు రాక మునుపు గ్రామైక్య సంఘం నష్టాలలో ఉండేది, ఇతను వచ్చిన తర్వాత లాభాలలో నడుస్తున్నది. ఇప్పటి వరకు సంఘాల రుణాల చెల్లింపుల విషయంలో యానిమేటర్ తో ఎలాంటి సమస్యలు లేకుండా, లావాదేవీలు జరుపుకోవడం జరిగింది. కానీ గత నెల రోజుల నుండి డ్వాక్రా సంఘాల ఏపీ యం శారద సీసీ నరసిం హులు కలిసి ఈ యానిమేటర్ కు ఎటువంటి సమావేశాలు పెట్టకుండా, తీర్మా నాలు చేయకుండా, సంఘాల లీడర్లు, సభ్యులను సంప్రదించకుండా రూల్స్‌కు విరుద్ధంగా యానిమేటర్ ను తొలగించి బండి నిర్మల అనే మహిళను నియమించామని, మీరు ఇక నుండి సమావేశాలు, డ్వాక్రా లావాదేవీలు ,రుణాల చెల్లింపులు నిర్మల ద్వారా జరిపించుకోవాలని ఒత్తిడి చేశారు. సదరు నిర్మలాకు చదవడం కానీ, రాయడం కాని రాదని, ఈమె సమర్పించిన పదవ తరగతి మార్క్స్ మెమో కూడా నకిలీ సర్టిఫికెట్లు, పదవ తరగతి చదవకుండానే నకిలీ సర్టిఫికెట్ తీసుకువచ్చి సమర్పించారని, ఇటువంటి వారిని అడ్డం పెట్టుకొని ఇప్పుడు మా సంఘంలో ఉన్నటువంటి నిధులను కాజేయాలనిశారదనరసింహులు ప్రయత్నిస్తున్నారని, ఈ యాని మేటర్‌ను మార్చి, వారి అనుకూల వ్యక్తిని పెట్టి, ఆర్థిక అవకతవకలకు పాల్పడడానికి చేస్తున్న కుట్రగా భావిస్తున్నామన్నారు, కాని, ఈ విషయంలో డ్వాక్రా మహిళలు తిరస్కరించడంతో ఏపి ఎం పోలీస్ కేసు పెట్టి మహిళలను చాలా ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమన్నారు. ఇంతకు మునుపు ఇదే గ్రామపంచాయ తీసిసిగా పనిచేసినప్పుడు, ఈగ్రామం నందు డ్వాక్రా సంఘాలకు సంబం ధించి దాదాపుగా 3 లక్షల రూపాయల నిధులు దుర్వినియోగం జరిగిం దని, ఈ నిధుల గోల్మాల్ కు సంబంధించి అప్పటిసి సి ఇప్పుడు ఏపి ఎంగా ఉన్న శారదని ఎన్నిసార్లు అడిగినా సమాధానం చెప్పకపోగ, సభ్యులందరి మీద బెదిరింపు ధోరణి అవలంబిస్తున్నారనీ. ఇప్పటివరకు పోలీసు వారు ఐదుసార్లు పైగా ఈ గ్రామానికి వచ్చి స్టేషన్ కు రావాలని, సంఘాలకు సంబందించిన బుక్కులు ఏపిఎం కు ఇచ్చేయాలని, మహిళలనుబెదిరిం చడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనాప్రభుత్వంఅధికారులుస్పందించి ఏపీఎం సీసీపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని యానిమేటర్ మహిళాసంఘాల లీడర్లపై పెట్టిన కేసులనువెంటనేఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ పోరాటాన్ని మరింత ఉధ ృతంగా చేస్తామని హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయంముందుధర్నాచేసిఅనంతరం కలెక్టర్‌కి వినతిపత్రంఅందజేశారు. కార్యక్రమంలో యానిమేటర్ సుబ్బారెడ్డి తో పాటు మహిళా సంఘాల లీడర్లు సభ్యులు 200 మందికి పైగా పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల అర్జీలను పరిష్కారం చేయాలి

– వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా



**గోరంట్ల అక్టోబర్ 07 మనంన్యూస్ :** గోరంట్ల మండల పరిధిలోని వివిధ గ్రామాలు గోరంట్ల , మండలపల్లి , బూచేపల్లి , గంగంపల్లి , బూదిలి, గంగంపల్లి తాండా తదితర గ్రామాల ఇల్లు లేని పేదలు సుమారు 300 మంది గత ఆరు నెలల క్రితం ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీటిని పరిష్కారం చేయాలని సోమవారం బాధితులతో కలిసి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత అధ్యక్షతన తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ... స్థానిక తహసిల్దార్ మారుతికి వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందరరేగా కార్యక్రమంలో పాల్గొన్న సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ సంబంధిత అధికారులు ఇప్పటివరకు దరఖాస్తుల విచారణ కాని పరిష్కారం గాని చేయలేదు. దరఖాస్తు దారులందరూ దళిత , గిరిజన మరియు వెనకబడ్డ వర్గాల వారు. గ్రామీణ ప్రాంతాల నుండి పొట్టకూటి కోసం మండల కేంద్రంలో బాడుగ ఇళ్లలో నివాసం అంటూ రోజువారి కూలీలుగా మరియు ఇంటి పనులు ద్వారా ఉపాధి పొందుతూ వచ్చిన అరకొరదాయంతో పిల్లల చదివించుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు ఇంటి బాడుగలు భారంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన జగనన్న లేఔట్‌లో పేదలన మరిచి నాయకులు వారి బంధువులకు ధారాదత్తం చేశారు. దరఖాస్తుదారుల పట్ల వివక్షమాని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాబోవు కాలంలో పేదల కండగా నిలబడే న్యాయం జరిగేంతవరకు వ్యవసాయ కార్మిక సంఘం ఎర్రజెండా అండగా ఉంటుందనిపేదలకుభరోసాఇచ్చారు. అదేవిధంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నర్సింపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ భవిష్యత్తులో పేదలను సమీకరించి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి గుడిసెలు వేసి పోరాడుతామని తెలిపారు. అనంతరం వినతి పత్రాన్ని దరఖాస్తుదారులతో కలిసి తహసిల్దార్ వారికి ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూఈనెల చివరికి విచారణ పూర్తి చేసి చట్టబద్ధంగా న్యాయం చేస్తామని తదుపరి చర్యల కోసం నవంబర్ 1వ తేదీన ప్రతినిధులు వచ్చి కలవాలని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు,మండలకోకన్వీనర్‌రామాంజనేయులు,ఇళ్ల స్థలాల దరఖాస్తుదారులు గీతమ్మ , నందిని , రేఖా , ఖైరున్ భీ , హుస్సేన్ భీ ,మంజుల ,శంకరమ్మ ,రూపావతి ,సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన

**పుట్టపర్తి అక్టోబర్ 07 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి నాయకులు చేపట్టిన సభ్యత నమోదు కార్యక్రమానికి పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ సోమవారం ఒక్క రోజు 500 వరకు సభ్యత్వాలు చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత ఫెడరేషన్ కన్వీనర్ హరికృష్ణ గౌడ్, జిల్లా జిల్లా మీడియా ఇంచార్జ్ ప్రసాద్, జిల్లా కోశాధికారి సురేంద్రబాబు పట్టణ అధ్యక్షులు రామాంజనేయులు ప్రధాన కార్యదర్శులు నారాయణ శ్రీనివాస , జిల్లా కార్యదర్శి గంగిశెట్టి ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బిజెపి సీనియర్ నాయకులు ధనుంజయ రెడ్డి లక్ష్మీనారాయణ నాయక్ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొనగా, పుట్టపర్తి మండల వాసిలే కాక వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సత్యసాయి భక్తులు, ఆసుపత్రికి వచ్చిన పలువురు ఈ సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందరరేగా లాయర్ హరికృష్ణ మాట్లాడుతూ, నెలరోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా అనూహ్య స్పందన లభిస్తుందని, ఎక్కడ చూసినా మంచి ఆదరణ లభిస్తుందని, ప్రజలే తమ సభ్యత్వాన్ని చేసుకొండని స్వఛరేదంగా ముందుకు వస్తున్నట్లు ఆయన తెలిపారు. దీనికి కారణం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు దేశ ప్రజలు



బిజెపి వైపు మొగ్గు చూపడానికి ఇదొక నిదర్శనం అని తెలిపారు.ప్రజా ఉపయోగకరమైన పాలన అవినీతి రహిత సమాజాన్ని స్థాపనకు ఆయన కృషి చేస్తున్నారని, దేశంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ మూడవ స్థానంలో చేరిందని, తెలిపారు.

# చౌకదాన్యపు డిపో ప్రారంభం



**గోరంట్ల అక్టోబర్ 07 మనంన్యూస్** : గోరంట్ల మండలపరిధిలోని పాల సముద్రం పంచాయతీ కేంద్రంలో చౌకదాన్యపు డిపో నెంబర్ 26... డీలర్ నజ్మా ఇర్షాద్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి బోయ సాధికారత సమితి స్టేట్ మెంబర్ బెల్లాలచెరువు చంద్ర, బాలక్రిష్ణ చౌదరి, గోల్డ్ షాప్ నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్‌నరేష్, నిడిమామిడప్ప,మనోహర్ ,మూర్తి, మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం,గంగాధర్, కె.జయచంద్ర రెడ్డి,బ్యాంక్ నాగరాజు,అంజినప్ప, వెంకటరమణ, అంజిపరమేశ్ నాయక్, బాలు,నరసింహప్ప,రాగిమేకులపల్లి శ్రీరాములు, బాలప్ప గారి శ్రీరాములు,రామంజి,అక్లనాయక్,కాటేపల్లిఅంజి,రామస్వామినాయక్, అనిమేటర్‌రామంజి,నరసింహఇల్లూరు,శంకర్,ఉదయ్,మల్లి,లెజండ్‌సీన, షామీర్, అశోక్,రాజు,తిపన్న,జశ్వంత్‌తదతరటిడిపినాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ లీడర్ షిప్ అవార్డు గ్రహీత ఎమ్మెల్యే సురేంద్ర బాబు కి సన్మానం



**కళ్యాణదుర్గం అక్టోబర్ 07 మనంన్యూస్ :** అక్టోబర్ 2 న భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందరరేగా ఎన్నారై వెలోరే సొసైటీ వారు యూకేలోనీ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ మ్యూజియంలో అక్టోబర్ 2న బుధవారం గ్లోబల్ ఇండియన్స్ వారికి అందించే ప్రతిష్టాత్మకమైన మహాత్మా గాంధీ లీడర్ షిప్ అవార్డును కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అందుకు న్నారు ఉకోలో ప్రతి సంవత్సరం గాంధీ జయంతి నాడు మహాత్మా గాంధీ లిడర్ షిప్ అవార్డును ప్రదానం చేస్తారు అందులో భాగంగానే ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మెడల్ ను ఆక్స్ ఫర్డ్ మేయర్ మైక్ రోలే నుండి సర్టిఫికెట్ ను ఎన్నారై వెలోరే సొసైటీ అంబాసిడర్ జడ్జ్ డాక్టర్ అజిత్ స్వరణ్ సింగ్ చేతుల మీదుగా అందుకొని కళ్యాణదుర్గం నియోజకవర్గంకి వచ్చిన ఎమ్మెల్యే సురేంద్రబాబుకి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన కళ్యాణదుర్గం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ అబ్దుల్ రహీం బుజ్జి టీడీపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోగా టి. లక్ష్మీనారాయణ

**బెలుగుప్ప అక్టోబర్ 7 మనంన్యూస్ :** బెలుగుప్ప ఎంపీడీవోగా టి .లక్ష్మి నారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇతను గతంలో యాడికి మండలంలోఎంపీడీవోగా విధులు నిర్వహిస్తుండేవారు. సాధారణ బదిలీలలో భాగంగా ఇతను బెలుగుప్ప మండలానికి రావడం జరిగింది. బాధ్యతలు స్వీకరించిన ఆయన ఎంపీపీ పెద్దన్న ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీపి పెద్దన్న పూల మలవేసి, శాలువాకప్పి సాధారణంగా ఆహ్వానించారు.



# వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన సదస్సు



**పుట్టపర్తి అక్టోబర్ 7 మనంన్యూస్ :** అటవీ ప్రాంతంలో నివాసముంటున్న వన్యప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని శ్రీ సత్యసాయి జిల్లా అటవీ శాఖ బుకపట్నం రేంజ్ సెక్షన్ ఆఫీసర్ చంద్రనాయక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని జగరాజుపల్లి విజ్ఞాన్ నర్సింగ్ కళాశాల నందు సోమవారం బుక్కపట్నం అటవీశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో వన్యప్రాణి సంరక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. వన్యప్రాణుల వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 2 నుండి 8వ తేదీ వరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా శనివారం వెంకట్ గారి పల్లి విజ్ఞాన్ నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. వన్య ప్రాణుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వన్యప్రాణాలు గ్రామాల్లోకి వస్తే, గ్రామస్తులు, వేటగాళ్లు బారిన పడకుండా వాటిని రక్షించాలని వాటికి ఎలాంటి హాని కలగకుండా తిరిగి అటవీక ప్రాంతంలోకి పంపాలని లేకపోతే అటవీశాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వి చంద్రనాయక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు గంగాద్రి చిన్నప్పయ్య, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు జయచంద్రారెడ్డిని పరామర్శ...

- ఊటుకూరు గ్రామంలో నాగుల ప్రతిష్ఠ మహోత్సవకార్యక్రమానికి హాజరు
- సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషాశ్రీ



**పరిగి అక్టోబర్ 07 మనంన్యూస్** : పరిగి పట్టణానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జయచంద్రారెడ్డిగత కొంత కాలంగా అనారోగ్య రీత్యా హాస్పిటల్ లో చికిత్స పొందిన అనంతరం పరిగి మండల కేంద్రంలోని స్వగ ృహం విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసు కున్న పరిగిమండలవైయస్సార్కాంగ్రెస్ సీనియర్ నాయకులు జయచంద్రారెడ్డిని పరామర్శించిన మండల వైసిపి నాయకులతో కలసి జయచంద్రారెడ్డి ఇంటికి వెళ్లిపరామర్శించారు. ఈకార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగా పరిగి మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నాగుల ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంగ్రామప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగామాజీమంత్రి,శ్రీసత్యసాయిజిల్లాఅధ్యక్షురాలుపెనుకొండ నియోజక వర్గం ఇన్ చార్జ్ కే.వి. ఉషాశ్రీచరణ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ఎన్డిఎ కూటమి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలులో పూర్తి స్థాయిలో విఫలం

- సూపర్ సిక్స్ పథకాలు పక్కదారి పట్టించేందుకే రాద్ధాంతం - పవిత్రమైన శ్రీవారి ప్రసాదం లడ్డుపట్ల అసత్య ప్రచారం
- అధైర్యపడకండి జగనన్న తోడుంటారు - మాజీ మంత్రి వైసిపి జిల్లా కన్వీనర్ ఉషశ్రీ చరణ్



**మడకశిర, అక్టోబర్ 07,మనంన్యూస్:** ఎన్డిఎ కూటమి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపర్చడంలో సిఎం చంద్రబాబు పూర్తి స్థాయిలో విఫలమయ్యారని మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి కన్వీనర్ శ్రీమతి ఉషశ్రీ చరణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రొళ్ల మండలం, హనుమంతనపల్లి గ్రామంలోని మాజీ మంత్రి ఎచ్.బి. నరసేగౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్డిఎ కూటమి అధికారంలోకి వచ్చి సిఎంగా బాధ్యతలు చేపట్టిన సిఎం బాబు ఎన్నికల్లో ఇచ్చిన ఎన్నికలవరం భవిష్యత్ గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం చేతకాక ప్రజలను మభ్యపెట్టేందుకు ఎన్నికల హామీలను దారి మళ్ళించేందుకు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి పవిత్రమైన మహాప్రసాదం లడ్డు పట్ల సిఎం చంద్రబాబు వారిబ్యాచ్ అసత్య, తప్పుడు ప్రచారం చేపట్టడం దురద ృష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వంఅధికారంలోకివచ్చి4నెలలు అవుతున్నను పెన్షన్ పెంపు తప్పా ఎన్నికల హామీలను తుంగలో తొక్కేసి మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైసిపి శ్రేణులుపై తప్పుడు కేసులు బనాయించడం, వైసిపి శ్రేణులను భయభ్రాం తులకు గురించేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆమె విరుచుకుపడ్డారు. ఏది ఏమైనను టిడిపి, బిజెపి, జనసేన మూడు పార్టీలు కలసి ఎన్నికల్లో గెలుపొందినప్పటికి వైసిపి సింగిల్ గానే 40%ఓటు బ్యాంకు సొంతం చేసుకున్న విషయాన్ని ఆమె గుర్తుచేసారు. బాబు, పవన్, కాషాయం ముగ్గురు కలసి ఎన్ని డ్రామాలు ఆడినను భవిష్యత్ మాత్రం జగనన్న సారథ్యంలో వైసిపిదే నన్నారు. జగనన్న సైనికులు ఏ ఒక్కరు కూడా అధైర్యపడకుండా పార్టీ మరింత బలోపేతానికి తమవంతు బాధ్యతగా, కలసికట్టుగా సైనికుల్లా పాటుపడాలన్నారు. అందుకు పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నివిధాలుగా అండగా ఉంటారని ఆమె భరోసా నిచ్చారు. మడకశిరలో త్వరలోనే వైసిపి సమావేశం నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కుంచిటివక్కలిగా కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బి. నళిని, వైసిపి రాష్ట్ర కుంచిటివక్కలిగా అధ్యక్షుడు జి.రంగేగౌడ్, ఇంచార్జ్ ఈరలక్కప్ప, రొళ్ల, గుడిబండ మండల కన్వీనర్లు డాక్టర్ శివప్రసాద్, సిసి గిరి సర్పంచ్ డిఎల్ యంజేరగౌడ, రాష్ట్ర కుంచిటివక్కలిగా కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు గగన తన్వీర్ గౌడ్, నేత్రవతి, సర్పంచులు, పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సింగనమల క్రాస్‌ను శ్రీ రంగరాయలు సర్కిల్‌గా మార్చండి

**సింగనమల అక్టోబర్ 7 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రం నుండి తాడపత్రికి వెళ్ళు ఆరు వరసలరహదారి నిర్మాణంలో భాగంగా సింగలమల నియోజకవర్గం లోని శ్రీ రంగ రాయులు చెరువు మరువ కొమ్మ దగ్గర ఉన్నటువంటి సింగనమాలకు దారిని కాదని శివపురం దగ్గర సర్కిల్ ఏర్పాటు చేయుచున్నారు అందువలన బస్సులు మరువకొమ్మ దగ్గర కాకుండా శివపురం దగ్గర ఆగుతున్నాయి దీనివలన రాత్రిపూట సింగనమలకు వస్తున్నటువంటి మహిళలు . వ ృద్ధులు వికలాంగులు చిన్నపిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు అలాగే సింగనమల నియోజకవర్గం ప్రధాన కేంద్రం కావడం వలన ఆరు మండలాల నుంచి వివిధ పనుల కొరకు సింగనమలకు రావడానికి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు కావున సింగనమల నియోజవర్గ ప్రజల పైన దయవుంచి శ్రీ రంగరాయల చెరువు మరవకొమ్మ దగ్గర ఎప్పటిలాగే బస్సులు నిలుపు విధంగా శ్రీ రంగ రాయల సర్కిల్ ఏర్పాటు చేయవలసిందిగా అలాగే ఇక్కడ ఆరు వరుసల రహదారికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమి యందు శ్రీరంగ రాయల ఉద్యానవనాన్ని ఏర్పాటు చేసి అందులో శ్రీ రంగరాయల స్థూపం ఏర్పాటు చేయవలసిందిగా కోరడమైనది.





## నూతన ఎంపీడీవోను కలిసిన సర్పంచ్ రామి రెడ్డి

**బెలుగుప్ప అక్టోబర్ 7 మనంన్యూస్ :** నూతన ఎంపీడీవో టీ. లక్ష్మీనారాయణను నక్కల పల్లి సర్పంచ్ ఊరువాకలి రామిరెడ్డి కలసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా నక్కలపల్లి సర్పంచ్ ఊరి వాకిలి రామిరెడ్డి మాట్లాడుతూ మీ దగ్గరకు వచ్చే వారికి సహాయ సహకారాలు అందించాలని ప్రజ లకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆయన ఎంపీడీవోకు తెలియ జేశారు. కార్యక్రమంలో యుఓఆర్డి నాగేశ్వర శాస్త్రి కూడా ఉన్నారు.

## కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చు

స్టేట్ జిసిడివో రవూఫ్



**గార్లదిన్నె అక్టోబర్ 7 మనంన్యూస్ :** చదువుతోపాటు ప్రతి విద్యార్థికి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉంటే ఎలాంటి రంగంలోనైనా ఉన్నత స్థితిలో నిలువ గలుగుతారని స్టేట్ జిసిడిఓ విద్యార్థులకు తెలియజేశారు. మండల కేంద్రంలోని స్థానిక ఏ.పి. మోడల్ స్కూల్ లో పదవ తరగతి ఇంటర్ చదువుతున్న ఇంటర్న్ షిప్ పాఠశాల నందు 2021 నుండి 9, 10వ తరగతి ఇంటర్ విద్యార్థులకు ఒకేషనల్ విద్యను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యాంశంలో భాగంగా వ ృత్తి విద్యను అందిస్తున్నారు. నూతన విద్యా విధానం ప్రకారం జనరల్ సబ్జెక్టుతోపాటు ఒక వ ృత్తి విద్యను కూడా విద్యార్థులు నేర్చుకొని సమాజంలో నిరుద్యోగాన్ని తొలగించేందుకుగాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2016 నుండి ఈ కొత్త వ ృత్తి విద్యలను పాఠ్యాంశముగా చేర్చారు. దీనిలో భాగంగా పదవ తరగతి ,ఇంటర్ విద్యార్థులకు దసరా సెలవులలో ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. అనంతరం స్టేట్ జిసిడిఓ ఏడి సైయద్ రవూఫ్ ఓకేషనల్ కోఆర్డినేటర్ సి మధు మనోహర్ యోగేష్ కుమార్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేయటం జరిగింది. ఇందులో భాగంగా జిసిడిఓ ఏడి సైయద్ రవూఫ్ విద్యార్థులతో మాట్లాడుతూ.. దీని ద్వారా పిల్లల పాఠ్యపుస్తకాల చదువులతో పటు నిజ సమయ అనుభవాన్ని పిల్లలు తెలుసు కోవడం ద్వారా ఆ పరికరాల పనితీరు, వాటికి ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాలను నేర్చుకుంటారని, ఈ కార్యక్రమం ద్వారా తమ చదువు తర్వాత చాలా సులభతరంగా ఉద్యోగాలకు సాధించగలరని విద్యార్థులు భావించారు. అంతేకాకుండా ఇలా పరిశ్రమలలో విద్యను నేర్చుకోవడం ద్వారా తాము కూడా మునుముందు పారిశ్రామిక వేత్తలుగా ఎదగగలరని మరో నలుగురికి ప్రత్యక్ష ఉపాధిని మరో నలుగురికి పరోక్ష ఉపాధిని అందించగలరని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. స్థానిక గ్రామీణ బ్యాంక్ టెక్స్ టైల్స్ షాప్ నందు డిజిటల్ ఫోటో ల్యాబ్ లోను, విద్యార్థినీ విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. ఏ.పి. మోడల్ స్కూల్ ప్రిన్సపాల్ సతీష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో రెండు ఒకేషనల్ విద్యలు ప్రభుత్వం వారు నియమించినందుకు పిల్లలకు ఎంతో ఉపయోగ దాయకంగా ఉంటుందని దీని ద్వారా పిల్లలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఎంతదోహదపడుతుందని తెలియజేశారు. తమ పాఠశాలలో ఐటిఈఎస్ కంప్యూటర్స్ విద్యను మాష్టర్ నిరంజన్ రెడ్డి బోధిస్తుండగా, టెక్ టైల్స్ ను నరసింహ మూర్తి విద్యను అందిస్తున్నారని ప్రధానోపాధ్యాయులుగా తెలిపారు. ఇంటర్షిప్ అయినా మరల పిల్లలకు మరియు ఇండస్ట్రీలు విసిట్ (పరిశ్రమ సందర్శన) ఉంటుందని తెలియజేశారు. తమ విద్యార్థులకు పరిశ్రమ శిక్షణ ఇప్పిస్తున్నందుకు స్థానిక బ్యాంక్ మరియు ప్రొప్రిటర్స్‌కి టెక్స్ టైల్స్ షాప్ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ వ ృత్తి విద్యను పాఠ్యాంశంలో చేర్చినందుకు ప్రభుత్వం వారికి ప్రధానోపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు

# మీ ఇంటికి - మీ ఎమ్మెల్యే పేరుతో ప్రజల్లోకి ఎమ్మెల్యే దగ్గుపాటి

- కూటమి ప్రభుత్వంలో ఎవరూ చేయని విధంగా వినూత్నకార్యక్రమం
- రోజు ఉదయం 7 గంటలకే ప్రజల ఇళ్లవద్దకు వెళ్లనున్న ఎమ్మెల్యే
- తొలి రోజు కమలానగర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్



**అనంతపురం అక్టోబర్ 07 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తన కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకూ ఎవరూ చేయని విదంగా వినూత్న కార్యక్రమం చేపట్టారు. ప్రతిరోజు ఉదయం 7గంటలకే ప్రజల ఇళ్ల వద్దకెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కరించ ్నున్నారు. సోమవారం మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమానికి ఆయన శ్రీ కారం చుట్టారు. కమలానగర్ లో ఎమ్మెల్యే ఇంటిం టికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్యం లోపించిందని సీరియస్ అయ్యారు. వెంటనే చర్యలు చేపట్టి మెరుగు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నగరంలో త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు అందరితో కలసి ఆయన పర్యటించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రశ్నించారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ ఆరా తీశారు. ప్రజలు కూడా తమ సమస్యలను ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకెళ్లారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కరించారు. పారిశుద్ధ్యం పై ఎక్కువగా ఫిర్యాదులు రాగా దీనిపై ఎమ్మెల్యే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ సిబ్బంది ఏం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు డ్రైనేజీ, తాగునీటి వంటి సమస్యలు కూడా ఉన్నాయని కొందరు ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకువచ్చారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు మీ ఇంటికి - మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఇది నిరంతరం కొనసాగుతుందన్నారు. తన ద ృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలిస్తున్నట్లు వివరించారు. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని దగ్గుపాటి అన్నారు. నగరంలో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని.. దీనికి ఏకైక పరిష్కారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీయేనని అన్నారు.ఇప్పటికే ఇందుకు సంబంధించి డిపిఆర్ లు కూడా సిద్ధం చేసినట్లు చెప్పారు. త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, బీసీ సెల్ రాష్ట్ర నాయకుడు దలవాయి వెంకటనారాయణ, టిడిపి నాయకులు దాడి మల్లికార్జున, దాడి చంద్ర, దాడి రమేష్, రమణ సికిందర్, మణెమ్మ, ముస్తాక్, సురేష్, బిజెపి నాయకురాలు లక్ష్మీదేవి, టిడిపి నాయకులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## పావగడలో ప్రముఖవాస్తు పండిత్ ధనుంజయస్వామికి ఘన సన్మానం



**మడకశిర, అక్టోబర్ 07,మనంన్యూస్:** మడకశిర సమీపంలోని శ్రీ భూమానందశ్రమం వ్యవస్థాపకులు, ప్రముఖ వాస్తు పండిత్ ధనుంజయ స్వామికి పావగడలో ఓ ప్రత్యేక కార్యక్రమంలో భక్తులు,శిష్య బ ృందం, వాస్తు బాధితులు, తదితరులు సోమవారం శాలువా కప్పి, పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భక్తులు, వాస్తు బాధితులు మాట్లాడుతూ ధనుంజయ స్వామిజీ సూచనలు, సలహాలుమేరకు, వారి వాస్తు దోష నివారణతో తమ కుటుంబాలు బాగుపడ్డాయని, వారి ఆధ్యాత్మిక బోధనలు తమ జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. అందుకే స్వామీజీని పావగడకు ఆహ్వానించి పాదపూజ నిర్వహించి, భక్తి పూర్వకంగా శాలువా కప్పి, పూలమాలలువేసి చిరు సత్కారం చేయడం జరిగిందని భక్తులు, తదితరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామీజీ శిష్య బ ృందం, భక్తులు, వాస్తు దోషంనుంచి విముక్తి పొందిన బాధితులు పాల్గొన్నారు.

## పెనుగొండ నియోజకవర్గస్థాయి టోర్నమెంట్లో స్నేహ ఎలివేన్స్ గెలుపు

**సోమందేపల్లిటౌన్ అక్టోబర్ 7 మనంన్యూస్ :** మండల కేంద్రంలో జరుగుతున్న పెనుగొండ నియోజకవర్గస్థాయి మెగా టోర్నమెంట్లో సోమవారం స్నేహ ఎలివేన్స్ జట్టు గెలుపొందింది. స్నేహ ఎలివేన్స్, జపాన్ ఎలివేన్స్ మధ్య మ్యాచ్ హెూరాహెూరిగ సాగింది.స్నేహ ఎలెవెన్స్ టాస్ గెలిచి ఫిల్డింగ్ చేయగ,జపాన్ టీం నిర్ణిత 10 ఓవర్లలో 50 పరుగులుచేసింది.లక్ష్య ఛేదనకు దిగిన స్నెహ ఎలెవెన్స్ బ్యాటింగ్‌లో తడబడిచివరికి 6 బంతుల్లో 3 పరుగులు చేయాల్సిన తరుణంలో 9 వికెట్లు కోల్పోయి చివరి ఓవర్ లో విజయం సాధించింది.మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్గా అమీర్ ఎంపికయ్యారు. నిర్వాహకులైన దేవా బృందం మెడల్ నీ అందిం చారు. అదేవిధంగా మరో మ్యాచ్లో థండర్స్ అలవెన్స్, పిఎస్కే జట్లు పోటీ పడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన పిఎస్కే జట్టు నిర్ణిత 10 ఓవర్లో 55 పరుగులు చేసింది. అనంతరం పెనుగొండ థండర్స్ జట్టు51 పరుగులు చేశారు. మ్యాన్ అఫ్ ది మ్యాచ్ గా చంద్ర ఎంపికయ్యారు.



## అరుదైన సంఘటన... ఒకే ఇంట్లో ముగ్గురు ఆణిముత్యాలకు గురుకులం సీట్లు



**సోమందేపల్లి టౌన్ అక్టోబర్ 7 మనంన్యూస్ :** మండలంలో అరుదైన సం ఘటన చోటుచేసుకుంది. మండల పరిధిలోని పందిపర్తి గ్రామం లో ఒకే ఇంట్లో ముగ్గురు పిల్లలకు గురుకులంలో సీట్లు లభించాయి. ఉండు శ్రీనివాసులు, అరుణ దంపతులకు ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు. వీరు హిందూపురం గురుకుల పాఠశాల,నందమూరి నగర్ గురుకుల పాఠశాలలోజరిగినఎంట్రన్స్ పరీక్షలలో ఉత్తీర?త సాధించి సీట్లు సంపాదించారు. వీరిలో మహిత పదవ తరగతి, ఖుషి ఆరవ తరగతి, ప్రణీత్ ఐదవ తరగతి చదువుతున్నారు. నిరుపేద కుటుంబంలో ఆ చిన్నారుల్లో విద్య పట్ల ఉన్న ఆసక్తి భవిష్యత్తులో వారు మరిన్ని మెట్లు ఎక్కి ఉన్నత విద్యను అభ్యసించాలని, వివిధ రంగాలలో రాణించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## నిడగల్లు క్షేత్రంలో గోమాత ఆవుదూడలు పోషణ

- ఆలయ ప్రధాన అర్చకులు హరీష్స్వామి

**అమరాపురం, అక్టోబర్ 07,మనంన్యూస్:** అతి పురాతనమైన, ప్రసిద్ధి గాంచిన ఐతిహాసిక క్షేత్రమైన నిడగల్లు క్షేత్రం కొండలో వెలసిన శ్రీ యోగా లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో స్వామి వారి అభిషేకం, పూజకు వినియోగించే పాలు, పెరుగు, నెయ్యినిచ్చే గోమాత ఆవుదూడల పోషణ నిమిత్తం ఆలయ ప్రధాన అర్చకులు సోమవారం పశు పోషణ చేపట్టారు. దసరా ఉత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం గావించారు. స్వామి దర్శనంకోసం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించాలి



**రాప్తాడు, అక్టోబర్ 7,మనంన్యూస్:** రాప్తాడు మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంపీడీవో విజయలక్ష్మిని కోరారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోను సుస్వాగతం పలికారు. తెదేపా కన్వీనర్ కొండప్ప మాట్లాడుతూ రాప్తాడు మండల ప్రజలకు సమర్ధవంతమైనపాలన అందించాలని కోరారు. అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాల న్నారు. కార్యక్రమంలో సర్పంచులు తిరుపాలు, ఉజ్జినప్ప మాజీ కన్వీనర్ నారాయణస్వామి, గోపాల్,లక్ష్మన్న,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో ఐదో రోజు శరన్నవరాత్రులు పూజలు



**లేపాక్షి అక్టోబర్ 7 మనంన్యూస్ :** ప్రపంచంలో పుణ్యక్షేత్రాలలో ప్రసిద్ధి చెందిన లేపాక్షి మండలంలోని శ్రీ దుర్గా వీరభద్రస్వామిఆలయంలో విజయ దశమి పురస్కరించుకొని శరన్న వరాత్రులలో భాగంగా ఐదవ రోజు స్సోమ వారం శ్రీ దుర్గా దేవి అమ్మ వారు శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరణలో ప్రత్యేక పూలతోఅలంకరణ,పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆలయ సందర్శ నకు విచ్చేసిన భక్తులకు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ఆద్వర్యంలో అన్నసమర్పణ కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమం ఆలయం వద్ద ఆయన మిత్రమండలి సభ్యులు దగ్గర ఉండి భక్తులకు అనుకూలంగా ప్రసాదాలు, త్రాగునీరు అందచేయడం ఎంతో సంతోషకరం లేపాక్షి ఆలయంలోఇంతఘనంగాశరన్నవరాత్రుల పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆలయకమిటీచైర్మన్‌రమానందన్‌కు అమ్మ వారి శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరణ చూసి ఆలయ సందర్శనకు విచ్చేసిన భక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉచిత సామూహిక వివాహాలకు దరఖాస్తులు ఆహ్వానం

**హిందూపురంటౌన్ అక్టోబర్ 7 మనంన్యూస్ :** స్థానిక పట్టణంలోని సాయి సదన్ - పాండురంగ నగర్ లో వున్న శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యుల ఆద్వర్యంలో ఉచిత సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఉచిత సామూహిక వివాహాలకు దరఖాస్తులు శ్రీ సత్య సాయి బాబా 99 వ జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా వారి దివ్య ఆశీస్సులతో నవంబర్ 17 న ఆదివారం జరుపబోవు ఉచిత సామూహిక వివాహ మహెూత్సవములకు ఆసక్తి ఉన్న జంటలు పైన వున్న చిరునామాకునేరుగాదరఖాస్తులుచేసుకోవాలనికోరారు.ఇంకా పూర్తి సమాచారం కావలసిన వారు తమ సాయి సదన్‌లో సంప్రదించ వచ్చని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**చెన్నేకొత్తపల్లి ,అక్టోబర్ 7 మనంన్యూస్ :** స్థానిక మండల కేంద్రానికి ఎన్ ఎస్ గేట్ వైపున ఉన్న పెట్రోలు బంకు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఇందులో న్యామద్దల గ్రామానికి చెందిన ఓబుళప్ప (76) గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. మ ృతునికి కుటుంబ సభ్యులు ఎవరూ లేకపో వడంతో మేనల్లుడు చెన్నేకొత్తపల్లికి చెందిన శీలా వెంకటేష్ వద్దనే ఉంటూ జీవనం సాగిస్తుండేవాడు అయితే శనివారం తెల్లవారుజామున టీ తాగడానికి సుమారు 6 గంటలకు రైస్ మిల్ వద్ద రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఓబుళప్ప ఏపుగా గడ్డి ఉన్న గుంతలో పడి అక్కడికక్కడే మ ృతి చెందాడు. ప్రమాద స్థలం వద్ద గడ్డి ఎక్కువగా ఉండడంతో మ ృతదేహాన్ని రెండు రోజులు ఆలస్యంగా వెలుగు చూడడంతో విషయం తెలుసుకున్న ఎస్సై సత్యనారాయణ మ ృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మ ృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## తుమ్మల కొండ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దేవుని విగ్రహాలు చోరీ

### ఇద్దరు ముద్దాయిలు అరెస్టు విగ్రహాలు స్వాధీనం



**ఆమడగూరు అక్టోబర్ 7 మనంన్యూస్ :** మండల పరిధిలోని తుమ్మల కొండపై వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి పంచలోహ విగ్రహం, పద్మావతి అమ్మవారి పంచలోహ విగ్రహం, వెండి గొడుగు ఒకటి, వెండి ముఖ కవచం దొంగలు చోరీకి పాల్పడ్డారు. శ్రీ సత్య సాయి జిల్లా, పుట్టపర్తి ఆదేశాల మేరకు, మహిళా పుట్టపర్తి ఉత్తర్వుల మేరకు పుట్టపర్తి పట్టణ సి.ఐ సమాచారము మేరకు ఆమడగూరు పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ స్టేషన్ సిబ్బంది,ఆధ్వర్యంలో సోమ వారం వెంకటనారాయణపల్లి క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుం డగా పుట్టపర్తి మండలం కొత్త నిడుమామిడి గ్రామానికి చెందిన నగిరిగిరి గంగరాజు, ఓడి చెరువు మండలం మామిళ్ళకుంట్లపల్లి గ్రామానికి చెందిన నాగరాజులు నుంచి చోరీకి కాబడిన విగ్రహాలను స్వాధీనం చేసుకుని , కేసు నమోదు చేసి ,రిమాండ్ నిమిత్తం కదిరి కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్ఐ వెంకటనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సూర్య నారాయణ, సిబ్బంది విజయ భాస్కర్, తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం, అక్టోబర్07 మనంన్యూస్ ప్రతినిధి :** త్వరితగతిన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ఆదేశిం చారు. సోమవారం నగరంలోని డిఆర్డిఏ కార్యాలయంలో అనంతపురం అర్బన్, రూరల్ మండలానికి సంబంధించి ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జేసీ పాల్గొని ప్రజల నుండి 40 అర్జీలను స్వీకరి ంచారు.ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కరించాలన్నారు.ప్రత్యేకదృష్టిసారించిసకాలంలో అర్జీలను పరిష్కరించాల న్నారు. ఇందులో ఎలాంటి ఆలస్యం ఉండరాదని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, తహసీల్దార్లు మోహన్ రావు, హరికుమార్, వివిధ శాఖల అధికారులు, విఆర్ఓలు, పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల ఐక్యతా సంఘం ఏర్పాటు

### పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులుగా మమత

**ఆమడగూరు, అక్టోబర్ 7 మనంన్యూస్ :** ఆమడగూరు మండల పంచా యతి కార్యదర్శుల ఐక్యతా సంఘాన్ని, కార్యవర్గాన్ని సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పంచా యతీ కార్య దర్శుల ఐక్యత సంఘం అధ్యక్షులుగా మమత, ఉపాధ్య క్షులుగా భాస్కర్, ట్రెజరర్చంద్ర, కార్యదర్శిగా రామలింగారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సునియా, నరేంద్ర, శ్రీనివాసులు, జానకిలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. నూతనంగాఎన్నికైనఅధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఆమడగూరు మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. అలాగే ప్రభుత్వం నిర్వహించే ప్రతి సంక్షేమ పథకం సుమ న్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.



# జీవవైవిధ్యం - సంరక్షణపై అవగాహన కార్యక్రమం





**చిలమత్తూరు, అక్టోబర్ 7, మనంన్యూస్ :** వాతావరణ సమతుల్యం కోసం జీవవైవిధ్యాన్ని సంరక్షించాల్సి అవసరం ఎంతో ఉందని బయో డైవర్సిటీ రాష్ట్ర కో ఆర్డినేటర్ చెన్నకేశవ నాయక్ పేర్కొన్నారు. జీవవైవిధ్యం- సంరక్షణపై అవగా హన సదస్సును చిలమత్తూరు మండలం వీరాపురం గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నకేశవ నాయక్, ఎమ్ఈఓ సాల్మన్హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో వారు మాట్లాడుతూ భూమి ఉపరితలంపై వాతావరణ కాలుష్యమూలంగా జీవావరణం పూర్తిగా దెబ్బతిం టుందని అన్నారు. అతి కాలుష్యం కారణంగా వాతా వరణంలోని ఓజోన్ పొరకు రంధ్రాలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఇలాగే కొనసాగితే రాబోవు రోజుల్లో భూమిపైన జీవులుతీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అందువల్లే జీవా వరణం సం రక్షణకోసం ప్రతి ఒక్కరూ పాటుబ డాలని కోరారు. అనంతరంగ్రామంలో జీవవైవిధ్యం సం రక్షణపై అవగాహనార్యాలీనిర్వహించారు. ఈ కార్యక్రమం లోసర్పంచ్లక్ష్మీపతిరెడ్డి,బయలాజికల్ ఉపాధ్యా యులు రామలింగయ్య రాజు, పర్యావరణవేత్త భాస్కర్ రెడ్డి, కార్యదర్శి కేశవ మూర్తి,బయలా జికల్సైన్స్ ఉపాధ్యాయులు గోవిం దప్ప, భగత్ సింగ్ సేవాసమితి వ్యవస్థాపకులు కార్తీక్, ఫారెస్ట్ బీట్ఆఫీసర్ఉషారాణి, ఏబిఓ కేశవన్ పాల్గొన్నారు.

## శ్రీగిరి శక్తిపీఠంలో మహాచండి దేవి అవతారంలో మహేశ్వరిదేవి

**పెనుకొండ అక్టోబర్ 7 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని చంద్రగిరి గ్రామంలో వెలసిన శ్రీగిరి శక్తి పీఠంలో మహాచండి దేవి అవతారంలో మహేశ్వరి దేవిని సోమవారం అలంకరణ చేసి, గణపతి పూజ ,స్కంద మాతాదేవికలశారాధన, పుష్పా లంకరణ చండీ హెూమం అమ్మవారి ఉయ్యా ల సేవ మహా మంగళహారతి తీర్థప్రసాద అన్నదాన వినియోగ కార్యక్రమాలను నిర్వహిం చామని శ్రీగిరి శక్తి పీఠం వ్యవస్థాపకులు దేవేంద్ర స్వామి తెలిపారు.



## వర్షానికి నేల కూలిన మునగ చెట్లు

### నాగుడ్డం గ్రామంలో కౌలు రైతుకి తీవ్ర నష్టం

**సింగనమల అక్టోబర్ 7 మనంన్యూస్ :** సింగనమల మండల పరిధిలోని నాగలగుడ్డం గ్రామంలో ఆదివారం కురిసిన గాలివానకు కౌలు రైతు మక్బుల్భాషఆరు ఎకరాల్లో సాగు చేసినమునగచెట్లు నేలకు ఒరిగాయి. దీంతో తనకు 3 లక్షల రూపాయలు దాకా పెట్టుబడి నష్టం వచ్చినట్లు కౌలు రైతు తెలిపారు. ఉద్యాన శాఖ అధికారులు తన తోట సందర్శించి తనకు న్యాయం చేయాలని కోరాడు.



## మడకశిర ఎక్సయిజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావుకు ఘన సన్మానం

### - కల్లుగీత కార్మిక సంఘం యూనియన్ నాయకులు



**మడకశిర, అక్టోబర్ 07, మనంన్యూస్:** మడకశిర ప్రోహిబిషన్ అండ్ఎక్సైజ్శాఖ సర్కిల్ ఇన్స్పె క్టర్గా కొత్తగా బాధ్యతలను స్వీకరిం చిన టి.ప్రసాదరావును సోమవారం తన కార్యాలయంలో మడకశిర నియో జకవర్గం కల్లుగీత కార్మిక సంఘం యూనియన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి పరిచయం చేసుకుని శాలువా కప్పి, పూల మాలవేసి ఘనంగా సత్కరించారు. శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తమ్మదేపల్లి ఈడిగ రామన్న, ఎల్లోటి వెంకటేష్, బసవనపల్లి శంకరప్ప, వలస మల్లికార్జున ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని లాలెప్ప అనే వ్యక్తి మృతి

**పామిడి అక్టోబర్ 07 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని అంబేద్కర్ కాలనికి చెందిన లాలెప్ప గుత్తి మోడల్ స్కూల్ నందు అటెండర్ గా పని చేస్తు విధులు ముగించుకొని వస్తుండగా 44 వజాతీయరహదారిగజరాం పల్లి గ్రామ సమీపంలోగుత్తివైపు నుండి అనంతపు రం వైపుకు మోటార్ సైకిల్ పై వస్తున్న లాలెప్ప దుర్గన్న, వయస్సు 48 వెనక వైపు నుండి అతి వేగంగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లిందనీ స్థానికులుగమనించి హుటా హుటిన.పామిడి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించిచికత్స పొందుతూ మృతి చెందాడు పోలీసు లకు అందిన సమా చారం మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.



## గాజాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని సిపిఐ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

**హిందూపురం టౌన్ అక్టోబర్ 7 మనంన్యూస్ :** హిందూపురం పట్టణంలో గాజాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని వామపక్ష పార్టీల రాష్ట్ర పిలుపు లో భాగంగా హిందూపురం పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ఈకార్యక్రమానికి ర్యాలీ అనంతరం సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య మాట్లాడుతూ గాజాపైఇజ్రాయిల్దాడులు ఆపాలని "ప్రపంచ శాంతి వర్ధిల్లాలని" యుద్ధం వద్దు శాంతి ముద్దు" అంటూ నినాదాలు చేశారు. దాదాపు 42,000 మంది పిల్లలు, మహిళలు ఈ యుద్ధం వల్ల చని పోయారని నేటికీ ఇజ్రాయిల్ ఈ యుద్ధాన్ని ప్రారం భించి సంవత్సరం అయినదని వామపక్ష పార్టీల రాష్ట్ర పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం నిర్వ హించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐ ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఏఐటియుసి జిల్లా కోశాధికారి బాబు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి మారుతి రెడ్డి, ఏఐ ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహామూర్తి, ఏఐటియుసి ఉపాధ్యక్షులు సమీవుల్లా, గంగాధర, కమల్ భాష, నౌషాద్, సహాయ కార్యదర్శులు ముత్యాలప్ప, జిలాన్, లింగప్ప, జియ, కిరణ్, చాంద్ భాషా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యం

– నాలుగవ రోజు కొనసాగిన సభ్యత్వ నమోదు కార్యక్రమం



**అనంతపురం అక్టోబర్ 7 మనంన్యూస్ :** భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ఒక్క భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని సిం గనమల నియోజకవర్గం బిజెపి సభ్యత్వ నమోదు ఇంచార్జ్ గంగ రాజేష్ పేర్కొన్నారు. సోమవారం సింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలంలోనిబిజెపికొట్టాలులోబిజెపిసభ్యత్వనమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా గంగా రాజేష్ మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ ఎంతో క్రమశిక్షణ ఉన్న పార్టీ అని, భారత దేశ చరిత్రలో ఏ పార్టీకి లేని విధంగా బిజెపికి ప్రజల ఆదరాభిమానాలు ఉన్నాయన్నారు. భారతీయ జనతా పార్టీలో దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీపై సానుభూతి రోజురోజుకు పెరుగుతోందని, భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తున్న బిజెపి ప్రభుత్వం పట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు సభ్యత్వ నమోదు చేయించుకోవడం శుభ పరిణామం అన్నారు. కార్యక్రమంలోనాయకులురామచంద్ర,కొండారెడ్డి,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# దుప్పట్లు వితరణ

**ఆమడగూరు అక్టోబర్ 7 మనంన్యూస్ :** మండల పరిధిలోని గాజుల పల్లిలో మాతృ శ్రీ వృద్ధాశ్రమఆశ్రమం నందు వృద్ధులు చలికి ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని నల్లచెరువు మండలం వాస్తవ్యులైనటువంటి తగలు మర్రి నాగమల్లు ఎస్ ఐ వెంకట్ నారాయణఆశ్రమానికి 25 దుప్పట్లను పంపిణీ చేశారు.ఇందుగ్గాను ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ్ జ్యోతి మాట్లాడుతూ నాగమల్లుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



## వర్షాల వల్ల గ్రామాల్లోకి చేరిన విష పురుగులు

**బొమ్మనహాల్ ఆగస్టు 7 మనంన్యూస్ :** భారీ వర్షాల కారణంగా గ్రామాల్లోకి విషపురుగులు భారీగా తరలివస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని పలు గ్రామాలనందు శనివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి గ్రామాల్లో వర్షపు నీరు నిలువ ఉండి దోమలు, క్రిమి కీటకాలు భారీగా పెరిగాయని స్థానికులు ఆరోపించారు. వంకలు, వాగులు పొంగిపొర్లి, మురికి కాలువలు పూర్తిగా ధ్వంసమై వర్షపు నీరు నిలువ ఉండి ప్రజలకు అంతరాయం ఏర్పడిందని స్థానికులు అన్నారు. రాత్రి సమయంలో చిన్న పిల్లలు ఇంటి ముందర వెళ్లాలంటే విష పురుగులు ఎక్కడ వస్తాయో అని భయభ్రాంతులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పొలాల్లో గట్లన్నీ తెగిపోయి పంట పొలాలపై వర్షపు నీరు నిలువ ఉండి పంటలు నష్టపోయామని, రైతులను ఆదుకోవాలని, నష్టపోయిన పంట పొలాలను, గ ృహాలను నష్టపరిహారం అంచనా వేసి నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్ కు పంపాలని గ్రామస్తులు కోరుతున్నారు. పై విషయమై తాసిల్దార్ మునివేలును వివరణ కొరగా ఆ గ్రామాల రెవెన్యూ అధికారులకు ఆదేశించినట్లు వారు తెలిపారు.



# మద్యం షాపులకు టెండర్లు వేసుకోండి

నియోజకవర్గ వ్యాప్తంగా 20 మద్యం దుకాణాలు



**ధర్మవరం అక్టోబర్ 07 మనంన్యూస్ :** ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని మద్యం షాపులకు టెండర్లు వేసుకోవాలని ప్రాహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ చంద్రమణి తెలిపారు. స్థానిక ఎక్సైజ్ స్టేషన్ లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ చంద్రమణి మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా 20 మద్యం దుకాణాలకు టెండర్లు దాఖలు చేయవచ్చన్నారు. ఇందులో ధర్మవరం అర్బన్-10, రూరల్-2, బత్తలపల్లి-3, తాడిమర్రి-1, ముదిగుబ్బ-4 మద్యం దుకాణాలను ప్రభుత్వం కేటాయించిందన్నారు. వాటికి టెండర్లను వేసుకునేందుకు ఆసక్తిగలవారు ముందుకు రావాలన్నారు. ఈనెల 9వతేది సాయంత్రం 5గంటల్లోపు టెండర్లు ఆన్లైన్, ఆఫ్లైన్ ద్వారా వేసుకోవచ్చని తెలిపారు. ఒక్కో టెండర్ కు రూ.2లక్షలు చలానా, డీడీ రూపంలో టోకన్ చెల్లించి టెండర్లు వేయాలన్నారు. ఆధార్ కార్డు జిరాక్స్, రెండు ఫోటోలు, డీడీతో వచ్చి టెండర్లు వేసుకోవాలన్నారు. ఒక్కో వ్యక్తి ఎన్ని టెండర్లు అయినా వేసుకోవచ్చని తెలిపారు. ఒక్కో టెండర్ కు టోకన్ రూ.2లక్షలు టెండరు దక్కినా, దక్కక పోయినా వాపసు రాదన్నారు. టెండరు దక్కించుకున్న వారికి రెండేళ్ల కాలపరిమితికి సంబంధించి లైసెన్సు ఫీజు రూ.65 లక్షలు ఆరు విడతలుగా కట్టాలన్నారు. బత్తలపల్లి, తాడిమర్రి మండలాలకు లైసెన్సు ఫీజు రూ.55 లక్షలుగా నిర్ణయించడం జరిగిందన్నారు. స్వచ్ఛంధంగా టెండర్లు వేసుకోవచ్చన్నారు. భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు.ఎవరైనా బెదిరిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఒక్కో దుకాణానికి దాదాపు 30 టెండర్లు వేయించేలా ప్రభుత్వం టార్గెట్ పెట్టిందని తెలిపారు. టెండర్లు వేయాలనుకునే వారు ధైర్యంగా ముందుకు వచ్చి వేసుకోవచ్చని ఆయన సూచించారు. టెండర్లను లాటరీ పద్ధతిలో ఈనెల 11న పుట్టపర్తిలోని శ్రీసాయి ఆరామంలో జిల్లా కలెక్టర్ లాటరీ తీస్తారన్నారు. ఎవరికి లాటరీలో పేరు వచ్చిందో వారికి మద్యం దుకాణం దక్కుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఎక్సైజ్ స్టేషన్లో ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎక్సైజ్ ఎస్ఐలు నాగరాజు, చాంద్ బాషా పాల్గొన్నారు.

## కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రమోద్ కుమార్

**ధర్మవరం అక్టోబర్07 మనంన్యూస్:** ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ పై వచ్చిన ప్రమోద్ కుమార్ సోమవారం రాత్రి పదవి బాధ్యతలుస్వీకరించారు.గతంలో ఉన్న మల్లికార్జున పొద్దుటూరుకు బదిలీ కావడం జరిగింది.ఆయన స్థానంలో జమ్మలమడుగు కమిషనర్ ప్రమోద్ కుమార్‌నునియమిస్తూప్రభుత్వంఆదివారం ఉత్తర్వులను జారీ చేసింది. బదిలీ ఉత్తర్వులు అందుకున్న ప్రమోద్ కుమార్ ధర్మవరం కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మ వరం పట్టణ అభివ ృద్ధికి తన వంతుగా తాను కృషిచేస్తానన్నారు. ప్రజల సమస్యల పరిష్కారా నికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తదుపరి మున్సిపల్ సిబ్బంది నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఏపీఎం బాధ్యతలు స్వీకరణ

**నల్లమాడ అక్టోబర్7 మనంన్యూస్:** నల్లమాడ ఏపీఎంగా గోపాల్ బాధ్యతలు స్వీకరణ. అమడగూరుమండలంనుంచి బదిలీ అయి నల్లమాడకు వచ్చారు . ఇక్కడ పనిచేస్తున్న జయంతి బదిలీ అయ్యి తనకల్లుకువెళ్లారు.ఈ సందరరేగా మాట్లాడుతూ మండలంలోని వెలుగు కార్యక్రమాలు ప్రభుత్వ పథకాలను మండల ప్రజా వెలుగు సంఘాలుఅందజేసేదికి కృషి చేస్తానని చెప్పారు.



## ఆమిదాలగొందిలో తీవ్రరూపం దాల్చిన తాగునీటి సమస్య

– ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా




**మడకశిర, అక్టోబర్ 07,మనంన్యూస్:** మడకశిర మండలం, పంచాయతీ కేంద్రమైన ఆమిదాలగొందిలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చడంతో ప్రజల దాహార్తి తీర్చేందుకు ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నారు. ప్రజలకుచాలిచాలనివిదంగాట్యాంకర్ ద్వారా మంచినీరు సరఫరా చేయడంటో గ్రామంలోట్యాంకర్ వద్ద నీటి యుద్దాలు మొదలయ్యాయి. కావున అధికారులు స్పందించి వెంటనే కొత్తగా బోరుబావులు త్రవ్వించి గ్రామంలో నెలకున్న తాగునీటి సమస్యను పరిష్కరించాల్సిందిగా మహిళలు, గ్రామస్తులు కోరారు.

## ఎంపీడీఓ ఈఓఆర్‌డిని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు

**పామిడి అక్టోబర్ 07 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని పట్టణ ఎంపీ డీఓ కార్యాలయం నందు నూతన ఎంపీడీఓ తేజోష్ణ ఈ ఓ ఆర్ డి రాజేంద్ర కృష్ణ కుమార్ లను మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయం నందు కలిసిన టిడిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ కత్రిమల ప్రభాకర్ చౌదరి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బొల్లు శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీటీసీజింకలసంజీవ్‌కుమార్,మాజీఎంపీపీగుర్రంనారాయణ స్వామి, సీనియర్‌నాయకులుభాస్కర్‌నాయుడు,లక్ష్మన్న,నక్క హరి,పాల్గొన్నారు..



# అసోసియేషన్ పేరుతో అనేక ఆక్రమాలు.. బాధితులు

**ధర్మవరం అక్టోబర్ 7 మనంన్యూస్ :** ధర్మవరం ప్లంబర్ అండ్ అసోసియేషన్ 107 మంది లీడర్లు,, వైస్ ప్రెసిడెంట్ సురేంద్ర, రాజు అయిన వీరు అసోసి యేషన్ను అడ్డం పెట్టుకొని అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని బాధితులు వాపోయారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ అసోసియేషన్కు రెండు ఎకరాల స్థలం ఇవ్వడం జరిగిందని, ఇందులో అక్రమ లేఅవుట్లు వేసి, పేరుకు ఎలక్ట్రీషియన్ పేరు పెట్టుకొని, అనేక బినామీ పేర్లతో ప్లాట్ ఐదు లేదా పది లక్షలకు అమ్ముకుంటూ అక్రమ సంపాదనకు తెరతీయడం జరిగిందని తెలిపారు. వీరు గతంలో వైసిపి వారిని అడ్డం పెట్టుకొని అప్పటి తాసిల్దార్‌తో కలిసి దొంగ పట్టాలను తయారుచేసి అక్రమంగా పునాదులు నిర్మించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా అప్పటి ఎమ్మార్వోకి పది లక్షలు లంచం ఇచ్చి వైసిపి ను అడ్డం పెట్టుకొని అనేక అక్రమాలు కూడా చేయడం జరిగిందన్నారు. తదుపరి మరి కొంతమంది టీడీపీ లీడర్లు అండతో వారు కూడా డబ్బులు ప్లాట్లు ఇచ్చి టిడిపి కార్యకర్తల



మీద కేసులు పెట్టడం జరిగిందన్నారు. అందువలన ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసి మా కార్మిక సోదరులకు న్యాయం చేయవలసినదిగా ఎన్డీఏ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే. తాజావుద్దీన్, ఎం. కృష్ణమూర్తి, ఎస్. బాబావాలి ఎస్.. లచ్చి, బి. రామసుబ్బయ్య, టి. శ్రీ రాములు, ఎస్ మసూద్, కేఎం గౌస్, కె నూరుద్దీన్, ఎస్ నూర్ మొహమ్మద్, ఎం దాదా పీర్, పి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం కింద రోజు 3 లక్షల మంది కూలీలకు పనులు కల్పించాలి

ప్రతి గ్రామ పంచాయతీలోనూ ఉపాధి హామీ పనులు జరగాలి - జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, అక్టోబర్ 07 మనంన్యూస్ ప్రతినిధి :** ఉపాధి హామీ పథకం కింద రోజు 3 లక్షల మంది కూలీలకు పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కానారేన్స్ హాల్ లో ఉపాధి హామీ పనులపై డ్వామా పీడీ, ఏపీడీలు, ఏపీవోలు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, తదితరులతో జూమ్ వీడియో కానారేన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో రోజుకు లక్షా 4వేల మందికి పనులు కల్పించడం జరుగుతోందన్నారు. వచ్చే వారం లోగా 3 లక్షల మంది కూలీలకు పనులు కల్పించేలా, కూలీలు పనులకు వచ్చేలా పురోగతి తీసుకు రావాలన్నారు. ఉపాధి హామీ కింద సిసి



రోడ్లకు సంబంధించి వారంలోగా 3 కిలోమీటర్లు పూర్తి చేయాలన్నారు. సిసి డ్రైన్లుకు సంబంధించి 17 కిలోమీటర్ల లక్ష్యం కేటాయిం చగా, వచ్చే వారానికి 2 కిలోమీటర్ల లక్ష్యం పూర్తి కావాలన్నారు. బీటీ రోడ్లకు సంబంధించి 11.8 కిలోమీటర్ల లక్ష్యం పూర్తి చేయాల్సి ఉందని, వచ్చే వారానికి రెండు కిలోమీటర్లు పూర్తి చేయాలన్నారు. ఫారం పాండ్లకు సంబంధించి వచ్చేవారంలోగా 30 పూర్తి కావాలన్నారు. పశువుల పాకల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని, ప్రతివారం 20 పశువుల పాకలను ఏర్పాటు చేయాలన్నారు. రూఫ్ టాఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లను అన్ని పంచాయతీ కార్యాలయాల వద్ద చేపట్టాలని ఎంపీడీవోలకు సూచించారు. కొండ ప్రాంతంలో కంచిత కందకాలను ప్రతివారం 30 చేపట్టాలన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ కు సంబంధించి ఇంకా 709 ఎకరాల పెండింగ్ ఉందని, వారంలో లక్ష్యం పూర్తి కావాలన్నారు. ఇందులో జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండేలా చూడాలన్నారు. ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్‌కు సంబంధించి రెండు కిలోమీటర్ల లక్ష్యం ఉండగా, ఈ వారంలో లక్ష్యం చేరుకోవాల న్నారు. బ్లాక్ ప్లాంటేషన్ మూడెకరాల లక్ష్యం ఉండగా, వారం రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఉపాధి హామీ కింద చేపట్టిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు చేరు కోవాలన్నారు.



అగ్రికల్చర్ కింద బండ్ ప్లాంటేషన్ 453 ఎకరాలు ఉండగా, 7 రోజుల్లోగా లక్ష్యం పూర్తి చేయాలన్నారు. లక్ష్యం పూర్తీ కాకుంటే చర్యలు తీసుకునేందుకు వెనకాడమన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలోనూ ఉపాధి హామీ పనులను తప్పనిసరిగా కల్పించాలన్నారు. ఏదైనా గ్రామపంచాయతీలో ఉపాధి పనులు జరగకపోతే సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వేజ్ రిపోర్ట్ మరింత మెరుగుపడాలన్నారు. ఎస్.సి, ఎస్.టి కుటుంబాలకు కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు. వీడియో కానారేన్స్ లో డ్వామా పిడి సలీమ్ భాష, వ్యవసాయ శాఖ జిల్లా అధికారిణి ఉమామహేశ్వరమ్మ,హౌసింగ్‌పిడి శైలజ, హార్టికల్చర్‌డిడినరసింహారావు, ఏపీఎంఐపిడి రఘునాథరెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, పీఆర్ఎస్ఈజహీర్అస్లాం,తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పన కోసం మిషన్ మోడ్‌లో పని చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, అక్టోబర్ 07 మనంన్యూస్ ప్రతినిధి :**

జిల్లాలోని అన్ని పిహెచ్సిలు, సిహెచ్సిలు, యుపిహెచ్సిలు, ఏరియా ఆసుపత్రుల్లో అన్ని మౌలికసదుపా యాలు కల్పించాలని, ఇందుకోసం మిషన్ మోడ్‌లో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారు లను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కానారేన్స్ హాల్లో జిల్లాలోనిపిహెచ్సిలు, సిహెచ్సిలు, యుపిహెచ్సిలు, ఏరియా ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పిహెచ్సిలు, సిహెచ్సిలు, యుపిహెచ్సిలు, ఏరియా ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్.హెచ్.ఎం అధికారులు కష్టపడి పని చేయాలన్నారు. అన్ని ఆసుపత్రులు క్వాలిటీ సర్టిఫికేషన్ తీసుకునేలా చూడాలన్నారు. అన్ని చోట్ల సదుపాయాల కల్పన పూర్తిస్థాయిలో జరగాలన్నారు. ఇంటర్నల్ రోడ్లు, సివిల్ వర్కులు, తాగునీటి ఏర్పాట్లు, కుళాయి కనెక్షన్లు, మరుగుదొడ్ల సౌకర్యం, డర్టీ యుటిలిటీ ఎగ్జిట్, మస్కిటో మెష్, కర్టెన్స్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. అదే విదంగా పబ్లిక్ అడ్రస్ సిస్టం, ఐఈసి యాక్టివిటీల అమలు, సిటిజన్ చార్ట్ , బయో మెడికల్ స్టోరేజ్ పాయింట్, పవర్ సప్లై మీటర్ కనెక్షన్స్, సూచిక బోర్డుల ఏర్పాటు, లాంటి అన్ని సదుపాయాల కల్పన చేపట్టాలన్నారు. అన్ని ఆసుపత్రుల్లో పనుల పూర్తిపై డిఎంహెచ్ఓ, ఆర్.అండ్.బి అధికారులు, సిబ్బందితో సమావేశాలు నిర్వహించాలన్నారు. పిహెచ్సిలు, సిహెచ్సిలు, యుపిహెచ్సిలు, ఏరియా ఆసుపత్రులు ముస్కాన్, ఎన్క్వాస్ సర్టిఫికెట్ల సాధన కోసం చర్యలు తీసుకోవాలన్నారు. రోజువారీగా పర్యవేక్షణ చేసి వివరాలు అప్డేట్ చేయాలని, నివేదికలు పంపించాలన్నారు. ఆయా చోట్ల చేపట్టాల్సిన యాక్టివిటీల పట్ల అధికారులు సీరియస్ గా పని చేయాలని, డిఎంహెచ్ఓ నిత్యం మానిటర్ చేయాలన్నారు. హెచ్డిఎస్ కమిటీ ఏర్పాటు చేయాలని, సిడిఎస్ మీటింగ్ వచ్చే వారంలో నిర్వహించాలన్నారు. జిల్లాలో ట్రామా కేర్ ఏర్పాటు చేయడానికి, ఎన్.హెచ్.ఎం కింద క్యాన్సర్ కేర్ యూనిట్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో పౌర సరఫరాల శాఖ డిఎం రమేష్ రెడ్డి,డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్.హెచ్.ఎం.డి.పి.ఎం.ఓ. రవి శంకర్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.మాణిక్యరావు, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, వైద్యశాఖ క్వాలిటీ మేనేజర్ స్టీఫెన్, ఎపిఎమ్మెస్ఐడిసి ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.శౌరి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు అందుబాటులో ఉండండి

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి
- వైద్యాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం



**పెనుకొండ అక్టోబర్7 మనంన్యూస్ :** ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని వైద్య అధికారులను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖామంత్రి ఎస్ సవిత అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్అండ్‌బిఅతిథిగృహంలోవైద్యశాఖఅధికారులసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యసేవలు అందించాలని ఆసుపత్రిలో ఏమైనా ఇబ్బందులు ఉంటేతనదృష్టికితీసుకురావాలనిఆమెతెలిపారు. సమావేశంలో నియోజక వర్గంలోని ఐదు మండలాల వైద్యాధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మవరంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీస్ ఏర్పాటు చేయాలి

**ధర్మవరం అక్టోబర్ 07 మనంన్యూస్:** పట్టు, చేనేత పరిశ్రమలకు ప్రసిద్ధి గాంచిన,రెవిన్యూ డివిజన్ కేంద్రమైన ధర్మవరంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీస్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం సిఐటియు నాయకులు సత్యసాయి జిల్లా కలెక్టర్ ను కోరారు. దశాబ్దాల నుండి పట్టణంలో ఉన్న అసిస్టెంట్ లేబర్ ఆఫీసు ను సత్యసాయి జిల్లా ఏర్పడిన తర్వాత కొత్తచెరువుకు మార్చడం జరిగిందన్నారు. ధర్మవరంలో 50వేల మంది కార్మికులు వివిధ రకాల పనులు చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. అయితే లేబర్ ఆఫీస్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. పలువురు కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నా వారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలు, పరిహారాలు అందడం లేదన్నారు. ప్రమాదాలకు గురైనప్పుడు ప్రమాద భీమా వర్తించని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. గతంలో లేబర్ ఆఫీస్ ద్వారా కార్మిక సమస్యలను పరిష్కరించుకోవడానికి, కార్మిక గుర్తింపు కార్డులు పొందడానికి అవకాశం ఉండేదన్నారు. నేడు ఆ పరిస్థితి లేనందున అనేక మంది కార్మికులు ఆందోళనకు గురవుతున్నారన్నారు.. కావున గతంలో ధర్మవరంలో ఉన్న కార్మిక శాఖ కార్యాలయాన్ని తిరిగి నెలకొల్పాలని నాయకులు కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

# మూల విరాట్ వినాయక ఉమామహేశ్వర్ స్వామి విగ్రహ ప్రతిష్ట



**నల్లమాడ అక్టోబర్ 7 మనంన్యూస్:**
నల్లమాడ మండలంలోని రాగానిపల్లి గ్రామంలో వినాయక ఉమామహేశ్వర విగ్రహాలను ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. అశేష జనవాహిని మధ్య మంగళ వాయిద్యాలతో మంత్రోచ్ఛారేణతో యాగాలతో వినాయక ఉమామహేశ్వర స్వామి విగ్రహప్రతిష్టనుగ్రామస్తులు భక్తితో నిర్వహించారు. మండలంలోని చుట్టుపక్కల గ్రామస్తులు నూతన శివాలయానికి కాయ కర్పూరం పూలు పండ్లుసమర్పించిఅభిషేకాలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గుడికమిటీ నిర్వాహకులు భక్తాదులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# స్నేహం తెచ్చిన ముప్పు..అనతి కాలంలోనే అరెస్ట్ చేసిన పోలీసులు

హత్య కేసు వివరాలను మీడియాకు వెల్లడించిన డిఎస్పీ రవిబాబు



**రాయదుర్గం అక్టోబర్ 7 మనంన్యూస్ :** రాయదుర్గం పట్టణానికి చెందిన సన్నయ్య గారి కొల్లప్ప (వయస్సు 43), హత్య కేసులో నిందితులను అనతి కాలంలో పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు సోమవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా డిఎస్పి రవిబాబు మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కళ్యాణదుర్గం సబ్ డివిజన్ డిస్పీ పర్యవేక్షణలో రాయదుర్గం అర్బన్ సిఐ జయ నాయక్ వారి సిబ్బందితో కలిసి నిందితులను అరెస్టు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. మొదటగా గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినట్టు కేసు నమోదు చేసి, దర్యాప్తులో రాయదుర్గం పోలీసులు ఎంతో చాక చక్యంగా వ్యవహరించి అనతి కాలంలోని ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. కొల్లప్ప హత్యను తన స్నేహితులే ఈ ముప్పును తెచ్చి పెట్టారని. హత్యకు కారుకులైన నిందితులు దాస పవన్ కుమార్, మధుసూదన్ వీరు ఇరువురు ఉద్యోగం ఇప్పిస్తామని మాయ మాటలు చెప్పి ఇప్పించకపోవడంతో వీరు ఇరువురికి ఉన్న చెడు అలవాట్లు కారణంగా మనస్పర్ధలు రావడంతో గొడవకు దారి తీసి హత్య చేసినట్టు తెలిపారు. పోలీస్‌లు నిందితులను తమదైన శైలిలో ఆరా తీయగా రాయదుర్గం పట్టణం గౌడ లేఅవుట్ సమీపంలో ఉన్న జగనన్న కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఒక ఇంటి వద్ద తలపై రాయితో కొట్టి హత్య చేసినట్టు వారు తెలిపారు. హత్య అనంతరం మృతుడి శవమును ఎవరికి అనుమానం రాకుండా ఇంటి లోపల పడుకోబెట్టి, హత్య చేసిన చోట ఆనవాళ్లు దొరకకుండా చెరిపేసి మృతుడి స్కూటీ తాళమును, సెలోనే ను తీసుకుని కర్ణాటకలోని హంపి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. కేసు దర్యాప్తుల లో భాగంగా మృతుడు రీల్స్ ఇంస్టాగ్రామ్ నందు పోస్ట్ చేసిన వీడియో ఆధారంగా, అతడి చరవాణి డేటా,సీసీటీవీఫుటేజ్ టెక్నాలజీ ఆధారంగా ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్స్, హత్య సమయంలో వాడిన (రాయి), ఒక స్కూటీ, మ ృతుడి యొక్క మొబైల్ ఫోన్ను, రెండు సిమ్ కార్డులను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్టు ఆయన మీడియాకు వెల్లడించారు. అనతి కాలంలో కేసును చేదించిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ జగదీష్, కళ్యాణదుర్గం డిస్పీ రవి బాబు, రాయదుర్గం రూరల్ సిఐ జయ నాయక్,ఎస్సై వలిని, వారి సిబ్బందిని అభినందించారు.